


## ఈ టుటోరియల్ లో మేము మీకు ఒక సింపిల్ హ్యాంగ్ బ్యాగ్ ఎలా కుట్టాలో నేర్పిస్తాం







రకరకాల బ్యాగ్స్ ని సొంతం చేసుకోవాలనుకునే, మీ మూడ్ కి మ్యాచ్ అయ్యే బ్యాగ్స్ ని ఉపయోగించాలనుకునే వారందరి కోసమే ఈ వీడియో... ఈరోజు మేము మీకు సింపుల్ హ్యాండ్ బ్యాగ్ ఎలా చేసుకోవాలో నేర్పిస్తాం. ప్రింట్స్ తో సొంత బ్యాగ్ కుట్టుకోవాలనుకునేవారికి ఇది నచ్చుతుంది. ఈ పాఠాన్ని మీరు శ్రద్ధగా చూడటానికి ఇదే సరైన సమయం. దీని చివరిలో, మీరు వ్యాపారవేత్తలైతె మీరు మీ కోసం బ్యాగ్స్ ని తయారుచేయటమే కాదు, మీ డిజైన్ సెన్సిబిలిటీస్ తో మ్యాచ్ అయ్యేవారికి కూడా మీరు వీటిని అమ్మవచ్చు.

మన పాఠానికి, మనం ఈ రంగుల పైస్లీ ప్రింటెడ్ ఫ్యాబ్రిక్ తీసుకున్నాం. చక్కని హ్యాండ్ బ్యాగ్ చేయటానికి మీకు, 18 X 30 ఇంచెస్ ఉన్న ఒక ప్రింటెడ్ ఫ్యాబ్రిక్, 26 ఇంచెస్ ఉన్న రెండు బ్యాగ్ స్ట్రాప్స్, మ్యాచింగ్ దారం, ఒక స్కేల్, మార్కర్, పిన్స్, ఇంకా కత్తెర అవసరం.

ఫ్యాబ్రిక్ పీస్ ని సగానికి మడుచుకోవాలి, ఇదిగో ఇలా, రైట్ సైడ్స్ ఒకదానికొకటి ఎదురెదురుగా పెట్టాలి. అంచులని సరిచేసుకోవాలి. అంచు నుండి కొంచెం దూరం ఉంచి, రెండు ఓపెన్ సైడ్స్ కదలకుండా పిన్ పెట్టాలి, ఈవిధంగా. చెరోవైపు మూడు పిన్నులు పెట్టుకోవాలి.

టాప్ ఓపెన్ లోనే ఉంచుకోవటం మర్చిపోకండి.

కుట్టు మెషిన్ మీద ఫ్యాబ్రిక్ ని పెట్టుకోండి.





స్టిచ్ పాటర్న్ సెలక్టర్ని ఏ కి తిప్పాలి, స్టిచ్ లెంగ్త్ సెలక్టర్ ని 2-3 మధ్య సెట్ చేసుకోవాలి.

కుట్టటం మొదలుపెట్టండి. రివర్స్ స్టిచ్ లీవర్ ఉపయోగించి కుట్లు లాక్ అయ్యేలా చూసుకోవాలి.



అంచుల పక్కన నుంచి చివరి వరకు కుట్టాలి. చివర్లో లాక్ చేయటం మర్చిపోకూడదు.

దారాన్ని ట్రిమ్ చేయండి. అవతలివైపుని కుట్టటానికి ఇలాగే చేయాలి.

మీరు రెండు వైపులా కుట్టిన తర్వాత పిన్స్ తీసేయటం మర్చిపోకూడదు.

అంచుల్లో ఒకదాన్ని ట్రయాంగిల్ షేప్ లో చేసుకోండి. ఈవిధంగా చేసి పిన్ పెట్టుకోవాలి.




ఇంకోవైపు కూడా ఇలాగే చేయాలి.

కొలిచి, ట్రయాంగిల్ పాయింటెడ్ ఎడ్జ్ నుంచి రెండున్నర అంగుళాలు మార్క్ చేసుకోవాలి. మార్క్ చేసిన పాయింట్ దగ్గర అడ్డంగా ఒక లైన్ గీసుకోవాలి, నేను చేసినట్టుగా.

ఇంకోవైపు కూడా ఇలాగే చేయాలి.



రెండువైపులా మార్క్ చేసిన గీతల పక్కన కుట్టుకోవాలి. రివర్స్ స్టిచ్ లీవర్ తో చివర్లలో లాక్ చేసుకోవటం మర్చిపోకూడదు,

దారాన్ని ట్రిమ్ చేయండి. రెండువైపులా కుట్టిన లైన్ వెనుక మూలలని పరీక్షించండి, కొంత కచ్చాని వదలండి. దానివల్ల చక్కని ఆకారం వస్తుంది, బల్క్ తగ్గుతుంది.

తరువాత, ఓపెన్ సైడ్ అంచుని ఒక అంగుళం మడిచి, దానికి పిన్ పెట్టుకోవాలి.




బ్యాగ్ స్ట్రాప్స్ ని తగిలించటానికి రెండువైపుల నుండి కొలిచి ఐదు అంగుళాలు మార్క్ చేసుకోవాలి. అలాగే ఇంకోవైపు కూడా చేసుకోవాలి.

మార్క్ చేసిన ఒకచోట బ్యాగ్ స్ట్రాప్ ఒక చివరిని పెట్టి, ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా దాన్ని మధ్యలోకి అలైన్ చేసుకోవాలి. దానికి పిన్ పెట్టండి. స్ట్రాప్ స్ట్రయిట్ గా ఉండేలా చూసుకోండి, ఇదే వైపు ఇంకో మార్క్ చేసిన దానికి స్ట్రాప్ ఇంకో చివరిని అలైన్ చేసి పిన్ పెట్టుకోవాలి. కదలకుండా పిన్ పెట్టుకోవాలి. బ్యాగ్ ఇంకో వైపు కూడా రెండో స్ట్రాప్ కి ఇలాగే చేసుకోవాలి.









ఇప్పుడు బ్యాగ్ ని మీ మెషిన్ దగ్గరకు తెచ్చుకోండి. జిగ్ జాగ్ స్టిచ్ కోసం స్టిచ్ పాటర్న్ సెలక్టర్ని సి కి తిప్పుకోవాలి, స్టిచ్ లెంగ్త్ ని 1.5 కి సెట్ చేసుకోవాలి.

ఇక్కడ చూపిస్తున్నట్టు ఒకదాని తర్వాత మరొకటి రెండు అంచులని కుట్టాలి.

స్ట్రయిట్ స్టిచ్ కోసం స్టిచ్ పాటర్న్ సెలక్టర్ని ఏ కి తిప్పుకోవాలి, స్టిచ్ లెంగ్త్ ని 2.5 కి సెట్ చేసుకోవాలి.

మీరు పిన్ చెసిన బ్యాగ్ అంచుని బ్యాగ్ స్ట్రాప్ తోపాటు మడిచి కుట్టుకోవాలి. మీరు కుట్టేటప్పుడు పిన్స్ తీయటం మర్చిపోకూడదు.

స్ట్రాప్ గట్టి ఉండాలంటే దానికి చక్కని ఫినిష్ ఇవ్వాలి, మడత పెట్టిన చోట నుండి కుట్లు వెయటం మొదలుపెట్టాలి.

బ్యాగ్ ని సరైన వైపుకి తిప్పుకోవాలి, ఇప్పుడు బ్యాగ్ సిద్ధమైంది. బావుందికదా. పైగా ఎంతో సులువు కూడా.

మరెందుకాలస్యం ఇంకొన్ని కుట్టండి – ఎవరి దగ్గరైనా చాలా హ్యాండ్ బ్యాగ్స్ ఉండకపోతే. వెంటనే #మేడ్ బై మి ట్యాగ్ యాడ్ చేసి వారికి పంపండి. దాంతో రిక్వెస్ట్స్ తో మీ ఫ్రెండ్స్ క్యూకడతారు. వాళ్ళు కూడా గొప్ప గిఫ్ట్స్ చేస్తారు, వాళ్ళు ప్లాస్టిక్ బ్యాగ్స్ ఉపయోగించకుండా నివారించటానికి సహాయం చేయటం మర్చిపోకండి, మరి ఇప్పుడు మీ స్టేట్మెంట్ బ్యాగ్ ని సిద్ధం చేసుకోండి.